## నెల్లూరు ముచ్చట్లు

(కారవ)

### బస్సుల్లో లాగటం

బస్సుల్లో యెక్కి కూర్చునివున్న స్త్రీలనుసైతం క్రిందకు లాగి వెనుకవచ్చిన మోటారిస్తుం నెక్కిస్తున్నారని వార్తలొస్తున్నవి. ఇంతకన్న అక్రమం యింకోటి లేదు. వారికి పర్మిట్క్రిందకు పోతున్నది. వీరిని గమనించేందుకు ప్రయత్నించకమేలేరు.

బొంబాయిలో స్త్రీలకున్నగౌరవం యింకొకరికి లేదు. వారికక్కడవున్న స్వతంత్రం యింకోచోట వున్నదనిచెప్పలేము. బస్సుల్లో, ట్రాముల్లో, వీధుల్లో రాత్రింబవళ్లనిష్కళంకంగా, నిర్భయంగా సంచరిస్తారు. వారిని కన్నెత్తియైనా చూచేవారే వుండరు. కనుక మన చిట్యాల మద్రాసులోగూడ బస్సుల్లో, ట్రాముల్లో మగవారులేచి స్త్రీలకు స్థానమిచ్చేపద్ధతి వున్నది.

ఇక్కడ మనవారు-ఏదైన బొస్సులబస్సుల్లో, ఆటి గ్యాస్ లైంబ్రక్కన కూర్చున్న స్త్రీలనుగూడ దింపివేయడం, లాగివేయడం యింతకన్న హీన మైనపని యింకోటున్నదా?

ఇటువంటిపనులు జరుగకుండా పోలీసువారు కండక్టర్లను మందలించడం అత్యవసరం.

### సైదాపురంఫిర్కా రెవిన్యూఇన్‌స్పెక్టర్

సైదాపురంఫిర్కా రెవిన్యూయిన్స్పెక్టరుగా బత్తెన రాఘవయ్య 2 సంవత్సరాలనుండి - అక్కడి రవ వంతులను పేదలను పరిపాలించిన కూర్పునబెట్టి పార్టీ రంజే యేమిటో అక్కడివారికి తెలియకుండాచేసి. ప్రజలకు గౌరవంవలెవుండి - మారిపోతుంటే - కలె క్టరుదర్బారంత తేపిటిసిదిన్ని - విసురుగుండెల్తో పాగవంపారు.

అతను ఆదర్శయువకుడు. విరామంబరజీవి. కాని అంతనో ఇ.డి.లో ఫికాదు. అతనిలో సేవాకాంక్షవున్న ది. అందువల్లేఅక్కడిప్రజలు అతనిఅభివృద్ధినపేక్షి స్తున్నారు. అలాటి వుద్యోగులే నేడు కావలసింది.

### ఇంగ్లీషుబోర్డులు

సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులో బోర్డులు ఇంగ్లీషులోవున్నవి. కార్యదర్శి గదియేదని వెదు కుతూ ఒకరైతు అడిగాడు. సెక్రటరీ అని ఇంగ్లీ షులో వున్నది. అది ఆయనకు తెలియకపోయె! ఆ బోర్డుం యిక తప్పించి తెలుగులో వ్రాయించండేమి. సామాన్యుల కర్థంకావాలని మా అభిప్రాయం.

### మునిసిపాలిటీ హెచ్చరిక

మురుగుకాల్వ నెల్లూరులో విశాలంగా లేనందున చిన్న చిన్నవిగా వుండటట్టి, గచ్చుతో కట్టబడివున్నం దున మైలను త్తనతర్వాత విలంబిపున్న మైల రొచ్చు తరుగుటద్వారా మురుగుకాలువలలోచేరి చెడ్డవాసన కొడుతున్నందున మురుగుకాల్వలలో ముక్కాలుగు ఎత్తున యినుకపోసినచో దొడ్లు శుభ్రముగానుంతగం వని మున్సిపల్ హెల్తుశాఖ చెబుతున్నది. అదిగాక చిన్న చిన్నదొడ్లలో వుపయోగంకొరకు క్రొత్తరకం మురుగుదొడ్డిని కనిపెట్టియున్నారు. మునిసిపల్ ఆఫీ సులో మాదిరికి చూడవచ్చును.

ఇదిగాక మురుగుకాలువల్లో మలవిసర్జన చేయుట వల్ల బవునంతా గబ్బుపట్టిపోతున్నది. డ్రైయినేజి పద్ధతిలేని మన నెల్లూరుకు యిది అత్యంత హాని కరము. దీనివల్ల లెక్కలేనన్ని జబ్బు లొస్తున్నవంటున్నారు. ఇంకనుకొందరు యిండ్లలో మురుగునీటిని దినాలపర్యంతం వుంచుతారు. ఇందువల్ల దోమలు యెక్కువై లేనిజబ్బులన్నిటిని యింతక్షణ చేస్తున్నవి.

ఇంతకు కేవలం మునిసిపల్‌వారిని హెచ్చరించుట మనేదేకాదు. మనంగూడ బవుళ ఆరోగ్యవిష యంలో యెంతో సహకరించవలసియున్నది. ఏ వీధినచూచినా చెత్తే. ఏసందుచూచినా గబ్బే - అబ్బే!

### కనిగిరి మిషన్‌గరల్సు స్కూలు

యీ స్కూలువిషయమై ఒకపెద్దమనిషి మాకొక రిపోర్టుపంపాడు. కాని సంతకంలేదు. మాకన్నా తెలియపనిలేదా?

### ధాన్యంసేకరణలో అధికారుల దౌర్జన్యాలు

ధాన్యసేకరణ వుద్యోగులు రైతులపట్ల చాల అవినీతి ప్రవర్తించుచున్నారని ఇంటివద్ద యెవ్వరు లేనప్పుడు గొల్లుపగులగొట్టి ధాన్యం తీసుకొనిపో తున్నారని వారికి డబ్బుకూడ యివ్వలేదని చాల రిపోర్టులు నెల్లూరు, గుంటూరు, గోదావరి జిల్లాల నుండి ఆఫీసుకు వస్తున్నయి. అవన్ని న్యాయం విచారించి ప్రభుత్వమునకు తెలియజేయుదురుము. ధన వంతులవద్ద సేకరణచేయకుండా పేదవారి ధాన్యం సేకరణచేస్తున్నారని మరల వారి యితరప్రాంతాల బియ్యంతో బాధపడవలసి వచ్చుచున్నదని చెప్పు చున్నారు. యిలాప్రజలను బాధపెట్టడం చాల అన్యాయం. ఆఫీసర్ల అవకతవకలు. వర్తనంవలన ప్రజలు బాధపడుచున్నారు. ఇలాంటిచర్యలు జరి పినవారిపై ప్రభుత్వం చర్యతీసుకొనవలెను.

—గొట్టిపాటి వెంకటసుబ్బయ్య.

### హిందీ మహావిద్యాలయము

సెప్టెంబరు 15 తేదినుండి గోవాడ (గుంటూరు జిల్లా)లో ప్రారంభిస్తారు. విశారదతరగతులు నడుపబడును. రాబోవు ఫిబ్రవరి పరీక్షలకు చదువగోరువారు వెంటనే దరఖాస్తులు పంపుకోవలెను. 20 మంది విద్యార్థులనుమాత్రమే చేర్చుకొనుటకు అవకాశము గలదు. ప్రైవేటు పరీక్షలో తెలుగు, ఇంగ్లీషుకూడా ఏర్పాట్లుచేయబడును. విద్యార్థులు కోరుచో హాస్టలు వసతులకు అవకాశములుగలవు. వివరములు యీ క్రింది చిరునామాకువ్రాసి తెలుసుకొనవలెను.

'సాహిత్యరత్న' కస్తూరి సుబ్బారావు
—ప్రిన్సిపాలు.

### పుదిపట్ల

ఏ సేవ పారిశ్రామికులు, రైతులమహాసభ శ్రీ ఉమామహేశ్వరరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ పాకాల వెంకట్రామానాయుడుగారు, ప్రగడ కోటయ్యగారు, అక్కలం కోటయ్యగారు, ఇవ్వాక రామా నాయుడుగారు, పి. రాజగోపాల్‌నాయుడుగారు ఉపన్యసించారు.

### ఆంగ్లో-బర్మీస్ ఒడంబడిక

బర్మాయందు రాజ్యాధికారప్రదానం జరిగిన పిమ్మట కామన్‌వెల్త్‌లో బర్మా రక్షణవిషయమై జరిగిన ఆంగ్లో - బర్మీస్‌రక్షణ ఒడంబడికపై- బ్రిటిష్‌రక్షణ రాయబారవర్గ నాయకుడు మిస్టర్ జాన్ ఫ్రీమన్, బర్మా ప్రభుత్వరక్షణ సలహాదారు థకిన్నుల్ లో సెట్యాయి సమనంతకాలచేశారని తెలుస్తూంది.


**మంచియిల్లు విక్రయం**
**నెల్లూరులో**

కాపువీధికి సమీపం మంగలవీధిలో నెం 271 రు యిల్లు — షుమారు 40 అంకణాల ఆవరణంలో 26 అంకణాల కట్టుబడిమిద్దెయిల్లు, మంచినీరు, కొళాయి గలది అమ్మబడును—పెద్దకాపురానికిగాని చిన్నకాపురాలు కొన్ని కలిసివుండుటకు గాని వసతిగున్నది.

కొనుగోలుదార్లకు మంచి అవకాశము.

వివరాలకు: కాకాణి చంద్రశేఖరరెడ్డి,
168 తిప్పరాజువారివీధి,
నెల్లూరు.



**రత్నపురుష్:** వెల రు 1-8-0 లు

*

పుష్టిని తగ్గించి రక్తమును శుభ్రపరచి యింద్రియమును గట్టిపరచి దుష్టగుణమువలన గలుగు నపుంసకత్వమును వదలి పురుషత్వ ము గలిగించును. ముందుగా 9 అణాల తపాలాబిళ్లలు పంపవలెను.

కె. వేణుగోపాలరాజు,
తడపోష్టు - నెల్లూరుజిల్లా.



# ది న్యూఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

హెడాఫీసు: బొంబాయి

## అన్ని జీవితభీమా, నౌకా, ప్రమాద భీమావ్యాపారాలు నిర్వహిస్తారు

చేర్మెన్: ఎ. డి. ష్రాఫ్ ★ వైస్‌చేర్మెన్: జె. ఆర్. డి. టాటా

జీవితభీమా వ్యాపార సంఖ్యలు

| | | |
|---|---|---|
| 1946 లో | క్రొత్తవ్యాపారం .... .... | 12 కోట్లకుపైగా |
| 1946 లో | అమలునందు మొత్తం వ్యాపారం .... | 38 కోట్లకుపైగా |
| 1946 లో | సంవత్సరం ప్రీమియం .... .... | 56 లక్షలకుపైగా |
| 1946 లో | రెన్యూఅల్ ప్రీమియం .... .... | 1 కోటికిపైగా |

ఆర్థిక సంఖ్యలు

| | |
|---|---|
| పెయిడ్ అప్‌క్యాపిటల్ .... .... | 71,21,055 |
| మొత్తం నిధులు .... .... .... | 8 కోట్లకుపైగా |
| మొత్తం ఆస్తులు .... .... .... .... | 10 కోట్లకుపైగా |

భీమాచేయడానికిగాని, ప్రాతినిధ్యం వహించడానికిగాని, సర్వోత్తమమైన భారతీయకంపెనీ

ఈ క్రిందివిలాసానికి వ్రాయండి

వై. బి. రెడ్డి,
సెక్రటరి
సబ్‌ఆఫీసు—నెల్లూరు.

కె. గణపతి,
బ్రాంచిమేనేజర్,
ఫస్టులైన్‌బీచ్—మద్రాసు.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thipparajuvari St, Nellore.